
# దీపం జ్యోతి

నండూరు సుబ్బారావు



యు.డి.సి. శివరావుభార్య వరలక్ష్మి రాత్రిమంచీ నొప్పులు పడుతోంది. వచ్చే అమ్మలక్కలంతా వస్తున్నారు. పలకరించేవాళ్ళు పలకరిస్తున్నారు. ఓదార్చేవాళ్ళు ఓదారుస్తున్నారు. సానుభూతిచూపి వెళ్ళిపోయేవాళ్ళు వెళ్ళిపోతున్నారు. వాకిట్లో కాలుకాలిన పిల్లిలా తిరుగాడుతున్న శివరావుకు "స్త్రీకి కాన్పుకాన్పుకూ గండమే" అని ఎవరో ఎప్పుడో చెప్పిన మాటలు గుర్తుకొచ్చి మరీ వణికిపోతున్నాడు.

"భగవంతుడా! ఎలాగయినా మా వరలక్ష్మిని ఒకఒడ్డుకు చేర్చు. నీ కొండకొచ్చి దర్శనం చేసుకుంటాం బిడ్డతో సహా" అని మొక్కులు మీద మొక్కులు మొక్కుకుంటున్నారు. వాళ్ళంతా అక్కడ లేకపోతే సరాసరి వరలక్ష్మి దగ్గరకెళ్ళి ఊరడింపుగా తలమీద చెయ్యివేసి సముదాయించాలని ఉంది. ఏమిటో చెనపిచ్చిగాని ఆబాధ సముదాయిస్తే తగ్గిపోయేదా ఏమన్నానా ...

వరలక్ష్మి ... ఎంత అమాయకురాలు ... పెళ్ళిచూపులరోజున ఆ అమాయకపు చూపులే తనను బంధించివేశాయి .... తప్పనిసరి పరిస్థితుల్లో తండ్రిమాట కాదనలేక, వరలక్ష్మి అమాయకపు చూపులు తప్పించుకోలేక తాను ఆమెను పెళ్ళి చేసుకోవలసి వచ్చింది. లేకపోతే తనపెళ్ళి మరొకరితో జరిగివుండేది. వరలక్ష్మి ఆ అమాయకపుచూపులే కళ్ళముందు మెదులుతున్నాయి.

ఇంతలో గదిలోనుంచి మంత్రసాని ఒక్క అంగలో బయటికివచ్చి "బాబుగారూ! బిడ్డ అడ్డం తిరిగినట్లుంది. వెంటనే ఆసుపత్రిలో చేర్పించకపోతే పెద్ద ప్రాణానికే ముప్పు రావచ్చు." అంటూ అశనిపాతంలాంటి వార్త చెవినివేసింది...

శివరావు కాళ్ళూ చేతులూ వణకడం ప్రారంభించాయి...తన తాలూకు పెద్దవాళ్ళెవ్వరూ దగ్గరలేరు. అదికాదు 'ఇది' అని ధైర్యంచెప్పి సలహా ఇచ్చేవారు లేరు ... పైగా అర్ధరాత్రి ఇంటిపీ ఇంట్లో సామానులన్నీ అలాగే వదిలి ఒక్కపరుగులో పోయి ఎక్కడినుంచో టాక్సీతెచ్చి వరలక్ష్మిని ఆసుపత్రికి తీసుకెళ్ళాడు ... కారులో వరలక్ష్మి తనకేసి దీనంగా చూసింది. మళ్ళీ అవే చూపులు ... శివరావు కళ్ళవెంట అప్రయత్నంగా నీటిబొట్లు రాలాయి.

ఈ ఆసుపత్రుల విషయంలో శివరావుకసలు అనుభవంలేదు. ఇంతవరకూ తను ఇటువైపువచ్చే ఆవసరం కలగలేదు. పాత లేడీ డాక్టరు ట్రాన్స్ఫర్ అయి కొత్తలేడీ డాక్టరుగారొచ్చి సరిగ్గా వారంరోజులయిందట. ఈవిడ మనస్తత్వం ఎటువంటిదో ఎవరూ ఇంకా తెలుసుకోలేదు. అర్ధరాత్రి నిద్రలేపితే ఏం కోపగిస్తుందో...

కోపగించినా తప్పదు. కోపగించకపోయినా తప్పదు...లేపి తీరవలసిందే. సమయం అటువంటిది ... శివరావే ధైర్యంచేసి తలుపు కొట్టాడు...

"ఎవరది."

"క్షమించండి. ఒక్కసారి దయయుంచి తలుపు తీయండమ్మా. నాభార్య చావుబ్రతుకుల్లోఉంది. మీరు దయతలచకపోతే నా భార్య నాకు దక్కదు. మీమేలు జన్మలో మరువలేను." అంటూ ఏమేమో చెప్పుకుపోతూనే ఉన్నాడు శివరావు. లైటు వెలగడం, తలుపులు తెరవబడటం ఒక్కసారే జరిగింది...

"ఎవరండీమీరు." అంటూ నిద్రకళ్ళతో తలుపుతెరిచిన లేడీడాక్టరు మాధవి, శివరావును చూసి ఆశ్చర్యబోయింది...అంతకు రెండు రెట్లు శివరావు కొయ్యబారిపోయాడు ... శివరావు మనస్సులో ఏవేవో ఊహలు ... తన భార్యనిక్కడ, ఈ ఆసుపత్రిలో ప్రవేశపెట్టటమా మానటమా.... ఈ డాక్టరుచేత వైద్యం చేయించడమా మానడమా...కొంపతీసి—"

"ఓ...మీరా....ఏమిటిసంగతి" లేడీడాక్టరు పలకరింపుతో మామూలులోకంలో పడ్డాడు

"నాభార్య చావుబ్రతుకుల మధ్య—" అప్పైమాటలు పెకిలిరాలేదు నోటినుంచి"

మాధవి ఏం చేయాలో, ఏం మాట్లాడాలో ఊహించలేని స్థితిలో ఉంది. క్షణంసేపు అలాగే శూన్యంలోకిచూస్తూ నిలబడింది కాని, శివరావును లోపలికి రమ్మనలేదు. కూర్చోమనలేదు 'ఔ'ననలేదు, 'కాద'నలేదు

శివరావుకు మరో ఆలోచన వచ్చింది. "వైద్యం చెయ్యను పొమ్మంటుందేమో.

ఈవిడ కాదంటే మరో దిక్కు లేదు ఏం చెయ్యాలి మాధవిని ఎట్లా అడగాలి మాధవే ఇక్కడకు లేడీడాక్టరుగా వచ్చిందని తనికు తెలియదు "

"వాట్ మమ్మీ. అలాగే నిలబడి ఏదో ఆలోచిస్తున్నావ్." అంటూ మాధవి కొడుకు ఆరేళ్ళవాడు కళ్ళు నులుముకుంటూ వచ్చాడు పిల్లాడు ఎఱ్ఱగా దొండపండులా ఉన్నాడు.

శివరావు ఆ పిల్లాడి అందాన్ని తేరిపార చూస్తున్నాడు

"బాబూ! ఎందుకు లేచొచ్చావు. లోపలికిపోయి పడుకో" అని బాబుని లోపలికి పంపించేసింది.

"ఆబాబు మీ అబ్బాయా"...ఉండబట్టలేక అడిగాడు.

మాధవి జవాబు చెప్పబోతూ ఉండగా మంత్రసాని పరుగు పరుగున వచ్చి "బాబూ! అమ్మగారు మెలికలు తిరిగిపోతున్నారు. ఏమన్నారు డాక్టరమ్మగారు" అని అడిగింది

శివరావుమాత్రం ఏం చెపుతాడు మాధవి నోటినుంచి "అవునూ-కాదూ." అన్న ఏ విషయం బయటికి రాలేదు, ఆమె సమాధానం కోసం ఎదురుచూస్తున్నాడు. మరి ఏమనుకుందో ఏమో మాధవి "నేను చెప్పానని చెప్పి జాయిన్ చేయించండి. అయిదునిముషాల్లో నేను బయలుదేరి వస్తున్నా." అంటూ లోపలికి వెళ్ళిపోయింది మారు మాట్లాడకుండా.

శివరావు అడుగులో అడుగు వేసుకుంటూ గుమ్మం దిగాడు. అతని మనస్సు మనస్సులో లేదు, అసలు తను వచ్చిన పని మరచిపోయాడు. మాధవిని తలెత్తి చూడలేకపోయాడు. ఏవేవో అడగాలని నోటివరకూ వచ్చిందిగాని మాధవి తనకా అవకాశం యివ్వలేదు ... యాంత్రికంగా కారు వెనకబడి ఆసుపత్రికి వెళ్ళాడు గాని, మిగతా పనులన్నీ మంత్రసానే చేసుకుపోతోంది.

అనుకున్నట్లుగానే అయిదు నిమిషాల్లో మాధవివచ్చి ఆపరేషనుకు అన్నీ సిద్ధం చేస్తోంది. తానుమాత్రం నోటి మాటలేకుండా ఒక మూల చతికిలబడిపోయాడు...మాధవికి చావు బతుకుల్లోవున్న వరలక్ష్మిని అప్పచెప్ప

బోతున్నాడు ... మాధవి ఏం చేస్తుందో తన భార్యను... పోనీ మాధవిని కాదనివరలక్ష్మిని తీసుకెళ్ళి మరోచోట చేర్పిస్తే ఆ వూళ్ళో ఈ ఒక్క ఆసుపత్రీకాక మరే ఆసుపత్రీలేదు. ఏం చేయాలి తను మాధవికి మాత్రం కక్ష, కార్పణ్యం ఉండదా! ఆవిడమాత్రం మనిషికాదా, సమయంవస్తే పగ తీర్చుకోడానికి మాధవి ముఖం ఎందుకు వెనకాడుతుంది. తాను మాధవికి చేసిన అన్యాయానికి మాధవి అవకాశం వచ్చింది కాబట్టి ఎంత ప్రతీకారం అయినా తీర్చుకోవచ్చు.

మంత్రసాని కాగితంతెచ్చి శివరావుచేతిలో పెట్టి సంతకంపెట్టి యివ్వమన్నది.

"తను యిష్టపూర్వకంగా ఆపరేషనుకు అనుమతిస్తున్నట్లూ, మంచి జరిగినా, చెడుజరిగినా దానికి తాను ఇష్టపడుతూ వ్రాసి ఇవ్వమని ఒప్పుదల పత్రం అది.

అంటే తన మీదికి రాకుండా మాధవి ముందే జాగ్రత్త పడుతున్నదన్నమాట. కళ్ళనీళ్ళు కారుస్తూ శివరావు ఒప్పుదల పత్రంమీద సంతకం పెట్టి ఇచ్చాడు, అంతకన్నా ఆ స్థితిలో ఎవరుమాత్రం ఏం చేయగలరు.

వరలక్ష్మిని ఆపరేషనుకోసం గదిలోకి తీసుకెళ్ళారు...మాధవి కూడా ఆవిడను అనుసరించి లోపలికి వెళ్ళింది. అలా వెళ్తున్న వాళ్ళిద్దరినీచూసి శివరావు బావురు మన్నాడు. లేడివెంటబడ్డ పెద్దపులి గుర్తుకొచ్చిందతనికి.

వెంకయ్యనాయుడుగారు సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగంచేసి రిటయిరయ్యాడు, నిప్పులాంటి మనిషికాబట్టి ఒక్క ఇల్లుతప్ప వేరే ఏమీ మిగుల్చుకోలేక పోయాడు. ఆయన ఒక్కగాని ఒక్క కూతురు మాధవి కాలేజీలో బి. యస్. సి. చదువుతుంది. మాధవితోపాటు బి.యస్. సి. మొదటి సంవత్సరం చదువుతున్న శివరావు అకస్మాత్తుగా చదువుఆపేయవలసి వచ్చింది. కారణం, తండ్రి డబ్బు పంపలేదన్నాడు... సంసారం గడవడమే కష్టంగా ఉందనీ: చదివినంతవరకూ చాలనీ, ఏదైనా ఉద్యోగం చూసుకుని కుటుంబానికి అండగా వుండవలసిందనీ, ఒక శుభముహూర్తాన తండ్రి దగరనుంచి ఉత్తరం వచ్చింది. శివరావుకు చదువాపక తప్పలేదు. మిత్రులంతా అనేక విధాల చెప్పారు చదువు మానవద్దని. కాని ఏం చేస్తాడు శివరావు....చదువుకోడానికి డబ్బు కావాలి కదా...

ఆ ఆపద సమయంలో అడ్డుపడింది మాధవి...తన తండ్రితో మాట్లాడి అతనికి కావాల్సిన ఆర్థిక సాయం అందచేసింది... శివరావంటే మాధవికి చాలా సదభిప్రాయం, మంచివాడనీ, బాగా చదువుతాడనీ ... నిజానికి శివరావు మాంచి తెలివితేటలు కలవాడు. క్లాసు ఫస్టు ... కాలేజీ ఫస్టు ... ఇంటర్‌లో యూనివర్శిటీ ఫస్టు...

అతని సహాయం వుంటే తానుకూడా చదువులో రాణించవచ్చనేఆశకూడా మాధవికి లేకపోలేదు. మొత్తంమీద శివరావు చదువు మాధవి దయవల్ల నిర్విఘ్నంగా కొనసాగటం మొదలుపెట్టింది. శివరావు క్రమంగా నాయుడు గారింట్లో ఒక సభ్యుడయిపోయాడు. మాధవీ, శివరావులు కలిసి తిరగడం, కలిసి కాలేజీకి వెళ్ళిరావడం, కలసి చదువుకోడంతో కాలేజీలో కొంత అలజడి రేగింది.

"మనవాడు తంతే బూరెలబుట్టలో పడ్డాడురోయ్" అన్నారు మిత్రులంతా...

"డబ్బుగల అందమైన అమ్మాయిని పట్టావు. నీ అదృష్టం ఎంతరికి రావద్దురా" అన్నారు.

ఈ మాటలు ఆనోటా ఈనోటా దాటి మాధవీ శివరావుల చెవిన పడ్డాయి.

"క్షమించు మాధవీ...పరిస్థితులిలా వస్తాయనుకోలేదు. ఈ పరిస్థితిలో ఇక మీ ఇంటికి రావడం మంచిది కాదేమో" అన్నాడు శివరావు.

"ఎవళ్ళో ఏదో అన్నారని నీవు నన్ను


రిపబ్లిక్‌డే శుభాకాంక్షలతో

ఫోను : 35842

శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్

లకడీకాపూల్ : హైదరాబాదు 500004

వదిలి వెళ్ళిపోతావా...వచ్చినది ఎలా గూ వచ్చింది. అది చచ్చినాపోదు. చూడు శివా! ఆలోచించి చూస్తే నిన్ను విడిచి నేనూ ఉండ లేననిపిస్తుంది. నీ కభ్యంతరం లేకపోతే మనం వివాహం ఎందుకు చేసుకోకూడదూ" అంటూ తన మనస్సులోని విషయాన్ని బయట పెట్టింది మాధవి.

తనకేమీ అభ్యంతరం లేదన్నాడు శివ రావు. చంద్రుడి సాక్షిగా, వెన్నెల సాక్షిగా, మల్లెపూల సాక్షిగా మాధవీ శివరావులు మన స్సులు యిచ్చి పుచ్చుకున్నారు. మాధవి శివ రావును మనస్ఫూర్తిగా నమ్మి అతనికి అంకిత మయిపోయింది.

బి. ఎస్. సి. ఫస్టుక్లాసులో ప్యాసయ్యారు. నాయుడుగారు ఎంతో సంతోషించారు.

"ఆనందంగా గడపవలసిన ఈ శుభసమ యంలో నాకేదో భయంగా వుంది శివా"

అంటూ భయం భయంగా నా దగ్గరకు వచ్చింది మాధవి.

"ఎందుకూ భయం" మాధవిని దగ్గరకు తీసుకుంటూ అడిగాడు శివరావు...

"మనకు బాబు పుట్టబోతున్నాడు"

"నిజమా" మరింత దగ్గరకు తీసుకున్నాడు.

"అదికాదు. పరీక్షలయిపోయాయికదా. పెద్దవాళ్ళతో చెప్పి ఆ కొ స్త అడ్డంకూ తొల గించుకుంటే" ఆశగా సలహా యిచ్చింది భయ పడుతూనే.

"సరే ఇవాళే మా వూరు వెళ్ళి మా నాన్న గారితో మాట్లాడి ఒప్పించివస్తా. ఈలోగా నీవు మీ నాన్నగారితో చెప్పి ఉంచు" అని చెప్పి శివరావు ఆ రాత్రికి రాత్రే వాళ్ళ ఊరు వెళ్ళాడు.

అలా వెళ్ళిన శివరావు మళ్ళీ ఆ వూరు రాలేదు. వాస్తవానికి అతనిలో ఏ చెడు ఉద్దే శ్యమూ లేదు. ఎలాగయినా సరే తల్లిదం డ్రుల్ని వప్పించి వద్దామనే అతను యింటికి వెళ్ళింది. కాని పరిస్థితులు అనుకూలించలేదు. అతని తల్లిదండ్రులు ససేమిరా అందుకుఒప్ప కోలేదు. తానీ పెళ్ళి చేసుకుంటే ఇద్దరూ కట్ట కట్టుకుని చస్తామన్నారు. అంతేకాదు. అప్పటికప్పుడే అతని మేనమామ కూతుర్ని రప్పించి బలవంతాన పెళ్ళిచేసేశారు. తలిదం డ్రుల్ని ఎదిరించగల బలం అతని దగ్గరలేదు. ఆ బలహీనతే మాధవినీ తనను శాశ్వతంగా వేరు చేసేసింది. ఆ మేనమామ కూతురే వర లక్ష్మి.

ఆ తర్వాత తన అసమర్థతను తెలుపు కుంటూ నాలుగుపేజీల ఉత్తరం రాశాడు మాధవికి.

-అంతే. ఆ తర్వాత ఇదే మాధవిని చూడ టం.

ఆ కోపం మనస్సులో పెట్టుకుని వర లక్ష్మిని ఏం చేస్తుందో? వరలక్ష్మికి ఏదయినా జరిగితే-

నర్సు ఎందుకో బయటికి వచ్చింది.

"ఎలా వుంది వరలక్ష్మికి" ఆదుర్దాగా అడి గాడు శివరావు.

"అపరేషను జరుగుతోంది. డాక్టరమ్మ గారు చాలా గొప్ప డాక్టరు. ఇంతమంది డాక్టర్లను చూశానుగాని యింత ఎఫిషెన్సు హాస్టను ఇదే చూడటం. దాదాపు కేసుతో దెబ్బలాడుతోంది. మరొకళ్ళు మరొక్కళ్ళు



అయితే ఈ పాటికే కేసు ఫెయిలయి ఉండేది" అంటూ నర్సు ఏవో సామానులు తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

శివరావు మనస్సు కొంచెం తేలికపడింది. మాధవి విషయంలో తానే తప్పు అభిప్రా యం పడ్డాడు. మాధవి నిజంగా దేవత. తనే ఆవిడకు తీరని ద్రోహం చేశాడు.

నర్సు మళ్ళీ వచ్చింది "అదృష్టవంతులు. మీకు మగపిల్లవాడు" సంతోషంతో కబురు అందచేసింది.

"మరి వరలక్ష్మి మాట" ఆదుర్దాగా అడి గాడు శివరావు.

"తల్లీ పిల్లాడు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు" నర్సు జవాబిచ్చింది.

తూర్పున బాలభానుడుదయించాడు. శివరా వు మనస్సులోలాగ ప్రపంచమంతా వెలుగు కిరణాలు ప్రసరించి చీకట్లను పారద్రో లాయి...

మృత్యువుతో పోరాడి వరలక్ష్మిని బ్రతి కించి నీరసంగా అలసి పోయిన మాధవి ఆపరేషను థియేటరునుంచి బయటికివచ్చింది.

శివరావునుతలెత్తి మాధవిని సూటిగా చూడ లేక పోయాడు.

"థాంక్స్." తల వంచుకునే కృతజ్ఞత చెప్పాడు.

మాధవి తిరిగి సమాధానం చెప్పకుండా సీరియస్‌గా వెళ్ళి పోయింది.

ఆ మధ్యాహ్నం నాలుగు గంటలకు శివ రావు పళ్ళూ, పూలూ తీసుకుని మాధవిఇంటి కెళ్ళాడు, కృతజ్ఞత చెప్పకునేందుకు...

శివరావునుహాల్లో కూర్చోబెట్టి దూరంగా ద్వారం దగ్గర నిలబడి

"ఎమిటి పనిమీదవచ్చారు."

"ఏమీలేదు. కృతజ్ఞత చెప్పకుందామని"

"పొద్దుట చెప్పింది విన్నాను... సమాధా నం ముక్తసరిగాఉంది. శివరావు అడుగడు గునా ఇరుకున పడిపోతున్నాడు.,

"మీ ఫీజు—" దూలాలవంక చూస్తు అనలేక అనాలేక అన్నాడు,...

"నేను గవర్నమెంటు డాక్టరుని. నాకు వాళ్ళ జీతమిస్తారు."

"మాధవీ నన్ను క్షమించలేవా... అసలు సంగతి—" మాటలోమాట కలిపాడు,

దయయుంచి ఇంకనన్నా వేరుతో పిలవ కండి. ఆ అర్హత ఏనాడో పోగొట్టుకున్నారు. మిమ్మల్ని యాచించి మీ పాదాల దగ్గరచోటు కోసం నే నెప్పుడూ ప్రాధేయ పడను. అసలు సంగతి- కొడుకు సంగతి అడిగి తెలుసుకో వలసిన అవసరం నాకేం లేదు. ఆ అసలు సంగతికోసం తపించి తపించిన మా అమ్మా నాన్నా ఎప్పుడో చనిపోయారు, ఏదో భగవం తుని దయవల్ల మెడిసిన్ చదివి నాపొట్ట నేను పోషించుకో గలుగుతున్నాను.... ఖచ్చితంగా ఉంది జవాబు.

"నేను నీ విషయంలో చాలా అన్యాయంగా ప్రవర్తించినా నీవునాకు—"

"అత అనుమానంప్రొద్దుటే మీ ముఖంలో కనిపించింది. మీలాటి కృతఘ్నులతో, నయ వంచకులతో, స్వలాభా పరులతో మాట్లాడ కూడదనే అనుకున్నాను. కాని తోటిస్త్రీ ఆప దలో వుండడం నా ఉద్యోగధర్మం. నన్ను హెచ్చరించడం వల్ల వరలక్ష్మి ఆపరేషను చేయడానికిఒప్పకున్నాను.వరలక్షిపాపంఅమా

యకురాలు. దైవం నా పట్ల ఉన్నాడు కాబట్టి నా కృషి ఫలించింది. ఏ మాత్రం అపసవ్యం జరిగినా ప్రొద్దుట మీ కళ్ళల్లో కనిపించక అనుమానపు పిశాచం నన్ను వెంటాడివెంటాడి చంపేది. ఇక మీరు వెళ్ళొచ్చు."

"మన బాబుని ఒక్కసారి చూడనివ్వవా."

"మనబాబు ...హు ఎక్కడినుంచి వచ్చిందా ప్రేమ... ఇన్నాళ్ళకు జ్ఞాపక మొచ్చాడా మనబాబు... మీరే తండ్రని వాడికేమాత్రమూ తెలియ కూడదు. అది నాకిష్టంలేదు. వాడికి మీ గుణాలు రాకుండా వుండాలనే భగవంతుని ప్రార్థిస్తున్నా. వాడు నిద్రలేచే వేళయింది. ఇక మీరు వెళ్ళడం మంచిది."

శివరావు కళ్ళు తుడుచుకుంటూ లేచాడు.

"చూడండి. ఈ పళ్ళూ పూలూకూడాతీసుకెళ్ళండి."

"ఆ పళ్ళు బాబుకు"

"అక్కరలేదు.మీ చేతి పళ్ళుతింటే వాడికేగుణాలు సంక్రమిస్తాయో."

శివరావు వెనక్కు తిరిగి పళ్ళ బుట్టను తీసుకుని బరువుగా కాళ్లీడ్చుకుంటూ వెళ్ళిపోయాడు. మాధవి గదిలోంచి వెక్కివెక్కి ఏడ్వటం అతనికి వినిపిస్తూనే వుంది.

అయిదారు రోజులు గడిచి పోయాయి.

శివరావు అసుపత్రిలో అడుగు పెడుతుండగానే పక్కన ఎవరో అనుకుంటున్నారు. "ఆవిడ హస్తం అమృత హస్తం. మహా దొడ్డవ్యక్తి. కారణం తెలియదు. వచ్చి పది రోజులు కాలేదు. శలవుపెట్టి వెళ్ళిపోయారు. మళ్ళీ ఈ ఊరు రారట." అంటూ..

శివరావు తెల్లబోయాడు. ఎంత ఆత్మాభిమానం గల మనిషి.

"ఏమండీ డాక్టరుగారు! ఈ ఊరు విడిచి వెళ్ళిపోయారండి. అంత అకస్మాత్తుగా ఎందుకు వెళ్ళారో తెలియదు. మన బాబుకి ఈ బంగారు గొలుసు చేయించి: చేతిలో వంద రూపాయలనోటుపెట్టి వెళ్ళారు. ఎందుకమ్మా అని ఎంత అడిగినా వినిపించుకోలేదు. ఎంత మంచిహృదయమండి ఆవిడది. నన్ను కంటికి రెప్పలా చూసుకుని కాపాడింది. నేను బతికి బయట పడ్డానంటే ఆవిడ దయేకారణం అంటూ చెప్పుకు పోయింది." అంత అకస్మాత్తుగా వెళ్ళిపోవలసి వచ్చినంత కారణం ఏమిటో." వరలక్ష్మి అడిగే ప్రశ్నకు శివరావు తనలో తానే సమాధానం చెప్పుకున్నాడు. కొడుకుని మరోసారి చూడాలని ఆ ఇంటి వైపుదొంగగా తను వెళ్ళడమే కారణ "మని.

మాధవి చేయించిన గొలుసు మాధవి లాగానే దేదీప్యమానంగా బాబు మెళ్ళోమెరుస్తోంది. శివరావు వరలక్ష్మి ఎదట నిలవలేక గొలుసు చూడగానే బరువుగా బయటికి వెళ్ళిపోయాడు.

తానుగా దహించు జ్యోతి. మాధవి.

తనను కాదన్న వారికి వెలుగును ప్రసాదించిన దీపం, మాధవి.


## స్కూల్ ఆఫ్ కరస్పాండెన్సు కోర్సులు
## ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు,
## నోటిఫికేషను

డైరెక్టుగా పి. యు. సి., బి. ఏ , బి. కామ్., కోర్సులలో చేరుటకు జరుగు ఎంట్రెన్స్ పరీక్షల వివరములు.

ఇండియాలో నివసించు విద్యార్థులు 1977–78వ సం॥లో కరస్పాండెన్సు కోర్సులో పి. యు. సి., బి. ఏ., బి. కామ్., డిగ్రీ కోర్సులలో చేరుటకు జరుపు ఎంట్రెన్సు పరీక్షలకు అప్లికేషన్లు కోరబడుచున్నవి. పూర్తిచేసిన అప్లికేషన్లు పంపుటకు **1-3-1977** వరకు గడువు కలదు.

1-7-1977వ తేదీకి 20 ఏండ్లు నిండియుండవలెను. మరి ఏ ఇతర క్వాలిఫికేషన్లు కలిగియుండనక్కరలేదు. ఎంట్రెన్సు పరీక్షలో ఉత్తీర్ణులైనవారు మాత్రమే స్కూల్ ఆఫ్ కరస్పాండెన్సు కోర్సులో ఆయా కోర్సులలో జేరుటకు అర్హులు.

ఎంట్రెన్స్ పరీక్షలు 9-5-1977నుండి ప్రారంభమగును.

ఎంట్రెన్సు పరీక్షలు ఈ క్రింది సబ్జెక్టులో నుండును.

I. 2సం॥ పి. యు. సి., కోర్సులో జేరుటకు (ఇంగ్లీషు లేక తెలుగు మీడియంలలో)

1) ఇంగ్లీషు 2) తెలుగు (లేక) హిందీ

3) గ్రూప్ పేపరు : సోషల్ స్టడీస్–1 పేపరు (హిస్టరీ, సివిక్స్. ఎకనామిక్స్ మరియు జాగ్రఫీ)

II 3సం॥ బి. ఏ., డిగ్రీకోర్సులో జేరుటకు ఇంగ్లీషు మీడియం మాత్రమే)

1) ఇంగ్లీషు 1) తెలుగు (లేక)హిందీ

3) గ్రూపు సబ్జెక్టులు :– ఈ క్రింది వానిలో ఏ రెండింటిలోనైన 2పేపర్లు.

1) హిస్టరీ 2) ఎకనామిక్సు 3) పాలిటిక్స్ 4) పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్

III 3సం॥ల బి. కామ్., కోర్సులో జేరుటకు (ఇంగ్లీషు మీడియం మాత్రమే)

1) ఇంగ్లీషు 2) తెలుగు (లేక) హిందీ

3) గ్రూపు సబ్జెక్టులు :– 2పేపర్లు కామర్సు I మరియు కామర్సుII

చేరగోరువారు ఈ క్రింద తెలిపిన వారికి వ్రాసి. రు. 5/- మనియార్డరు పంపి సిలబస్, అప్లికేషన్‌ఫారం, మోడల్ ప్రశ్న పత్రములు మొ॥ వానిని తెప్పించుకొనవచ్చును. వారు మనియార్డరు కూపనుపై ఏ పరీక్ష సిలబస్ కావలెనో సరిగా వ్రాయవలెను.

అప్లికేషను కొఱకు పంపు మనియార్డర్లు **20-2-1977**వరకు ఆమోదింపబడును. సిలబస్ మొ॥నవి ఏవైనను ఆర్డినరీ పోస్టులో మాత్రమే పంపబడును.

ప్రొఫెసర్ కె. వి. శివయ్య
డైరక్టర్